ముగ్గురుంటారా ? వీరందరికీ, దండలు, బొకేలుకొని, పళ్ళు, బిస్కట్లు టిన్నో, స్వీట్సుటిన్నో పట్టుకెళ్ళడానికి నాలుగురూపాయలేం సరిపోతాయి?' అని పట్టుపట్టి తీసేసుకున్నాడు మూర్తి, 'రంగారావులాంటి వాళ్ళకిది మంచి సదవకాశం. ఈరోజు ఉదయాన్నే ఆఫీసరింటికివెళ్ళి, ఆయన్ని యథాశక్తి స్తుతించి (వీలైతే ఆయనతో ఒక ఫోటో దిగి), ఆయన మెప్పుకై ప్రాకులాడతారు. ఆ తరువాత పట్నంలో ముఖ్యులనందరినీ దర్శించి, ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి ప్రాపు సంపాదిస్తారు. ఆ నాలుగు రూపాయలుంటే, తను, సరోజ ప్రొద్దుటే కోవెల కెళ్ళేవారు, వీలుంటే సాయంత్రం ఏ సినిమాకో వెళ్ళేవారే. ఈ మూర్తిగాడివల్ల తన పథకం అంతా తారుమారయ్యింది. జీతాలు రేపుకాని రావు. ఈ రోజేం చెయ్యటం? పోనీ ఎవర్నైనా అప్పుడుగుదామంటే అభిమానం అడ్డొస్తోంది. అయినా కొద్ది మాసాల క్రితమే జిల్లా ముఖ్యపట్నానికి బదిలీ అయివచ్చిన తనకే అప్పిచ్చేంత సన్నిహితు లెవరుంటారు ?

ఇలా ఆలోచించుకుంటూనే రిక్తహస్తాలతో ఇంటి ముఖంపట్టిన సత్యం దారావు ఆఫీసర్స్ కాలనీదాకా వచ్చేసాడు. ఆరోడ్డు, రోడ్డంతా తిరునాళ్ళ ప్రదేశంలాగుంది. కార్లలో వచ్చేవాళ్ళు, రిక్షాల్లో వచ్చేవాళ్ళు, సైకిళ్ళపై వచ్చేవారు, నడచి వచ్చేవారితో క్రిక్కిరిసి ఉంది. వచ్చేవారు వస్తున్నారు, పోయేవాళ్ళు పోతున్నారు. రోడ్డు కిరువైపులా నిన్నటిదాకా అక్కడ లేని పళ్ళ అంగళ్ళు పూల దుకాణాలు వెలిసాయి. ప్రతి అంగడి దగ్గరా వ్యాపారం జోరుగా సాగుతోంది. జత యాపిల్సు నాలుగు రూపాయలు, బత్తాయిలు డజను నాలుగు రూపాయలు. అన్నీ ఈరోజు తన కందుబాటులో లేని ధరలే అనుకుంటూ— జన సమూహాన్ని తప్పించుకుంటూ నడుస్తూన్న సత్యానికి 'బాబూ దండ కావాలా' అన్న ప్రశ్న వినబడి పరికించి చూసాడు. ఎదురుగా చింపిరి గుడ్డలతో తలకి సంస్కారంలేక, బుజాన్న పసివాడితో నిలబడ్డ స్త్రీమూర్తి 'నువ్వొకటికొన్నా తీసుకోండి' అంటోంది. అంత డబ్బు తనదగ్గిరెక్కడిది ? అక్కర్లేదన్నట్లు తల విదిలించి ఆమెని దాటిపోబోతోంటే, పోనీ అర్థ రూపాయకి తీసుకోండి అంది. చిన్నదండ, చేమంతులుమాత్రమే ఉన్నా, అంత తక్కువ ధర ఎలా చెబుతోందా అని సత్యం దండ వైపు నిశితంగా చూసాడు. అది అక్కడక్కడ నలిగిఉంది. అంటే అది అప్పుడే ఎవ్వరి మెడనో ఓ క్షణం అలంకరించిందన్నమాట. బేరమాడితే ఇంకా తక్కువకివ్వవచ్చు. కాని ఎవరికో వేసిన దండ తన సరోజకి, అందునా పుట్టిన రోజు తీసుకెళ్ళడానికి సత్యానికి మనస్కరించలేదు. అంతకన్న ఖాళీ చేతులతో తిరిగి వెళ్ళడమే మంచిదనుకొని వడివడిగా అడుగులేస్తోంటే 'పూలండీ పూలు, పంద రూపాయి' అన్న కేక వినిపించింది. ఇదేమిటి ఆశ్చర్యం అనుకొని కేక వినబడినవేపు నడిచాడు. 'రండి బాబూ పూలు, చక్కని పూలు' అని ఒక ముసలాడు ఎంతగొంతు చించుకు అరు


# రు. 30,000 గెలుపొందండి!

## శ్రీనివాస్ ట్రేడింగ్ కార్పొరేషన్ (రిజిష్టర్డు)

తణుకు (ప.గో. జిల్లా) సుప్రీంకోర్టు తీర్పుననుసరించి నడుపబడుచున్న సాహిత్యపోటీ నెం. 15

| | |
|---|---|
| ఆల్ కరెక్టు | రు. 20,000 |
| ప్రత్యేక కూపను | రు. 6,500 |
| 1, 2, తప్పులకు | రు. 3,500 |

ముగింపు తేదీ: 23—4—71 కీ సొల్యూషన్: 26-4-71 ఆంధ్రపత్రిక దినపత్రికలో, ఆంధ్ర జ్యోతి దినపత్రికలో.

ఒక కూపను : రు. 1/-; ప్రతి 6 కూపనులకు ఒక కూపను ఉచితము. (ప్రత్యేక కూపను: 1—00 ప్రత్యేక కూపను 1, 2, 3, 4,5, 6 ప్రశ్నలు ఆల్ కరెక్టు మరియు ఒకతప్పుకు) ప్రతి 4 కూపనులకు ప్రత్యేక కూపను ఉచితము | ప్రత్యేక కూపను విడిగా 1—00తో పంపవచ్చును, ఒకరు ఎన్ని ప్రత్యేక కూపనులైనా పంపవచ్చును. | ప్రతి 12 కూపనులకు రెండు కూపనులు మరియు 3 ప్రత్యేక కూపనులు ఉచితముగా లభిస్తాయి.

**ఆధారములు:** 1. జీవితం నిత్యకళ్యాణం పచ్చతోరణం లాంటిది దానిని త్యజించడం/నిరసించడం, కసితీర్చుకోవడం అవుతుందేమోకాని పరిష్కారం కాదు. 2. మనంవేసి విడిచినసూ విడువనిది వ్యక్తిత్వం/ఆశ. 3. ప్రగల్భాలు/అబద్ధాలు ఒక్కొక్కప్పుడు ప్రళయాన్ని తప్పిస్తాయి. 4. అన్నిటికంటె బలమైనది దైవశక్తి/అవసరము. 5. తృప్తి/ప్రేమ అనేది భార్యాభర్తలిరువురిలోనూ ఉంటేనే ఆ వివాహం, దాంపత్యం రాణిస్తుంది. 6. అవసరం/ప్రతీకారం మనిషిచేత ఏపనైనా చేయిస్తుంది. 7. పురుషుని ఓడించడం/పడవడం స్త్రీకి తెలుసు. 8. అత్యంత భయంకరమైనది మృత్యువు/సంసారము. 9. జీవితం విదేశభాషలాంటిది అందుకే దాని ఉచ్చారణ ఎవ్వరికీ సరిగా అర్థమవదు/తెలీదు. 10. అభిప్రాయం/ప్రేమ అనేది ఎదుటివారి యొక్క మంచిచెడ్డలను బట్టి ఏర్పడుతుంది. 11. పాపాన్ని/తప్పుని వేలెత్తి చూపడానికి ఎవరికైనా హక్కుంది. 12. పాపము అన్నిటిని పరిహరింప గలిగినది దైవచింతన/పశ్చాత్తాపము.

**నిబంధనలు:** 1| తెల్లకాగితముమీద పదములు వ్రాసి M.O. రశీదు కాని క్రాసుచేయని I.P.O కాని, కేష్ కోపరు కాని జతపరచవలెను. 2| ఒకరే ఎన్ని కూపనులైననూ పంపవచ్చును. ఒకరే ఎన్ని ప్రైజులయినను గెలుచుకొనవచ్చును. 3| రచయిత [ త్రి ] వాడినపదమే సరియైనది. తెలుగు పుస్తకములనుండి సేకరించిన ఈ వాక్యములు రచనల, రచయిత త్రి|ల, పేర్లు, పేజీలతో సహా ప్రకటించబడును. 4 ఒకరికన్న ఎక్కువమంది విజేతలున్నచో బహుమతులు మొత్తము సమముగా పంచబడును. 5| మేనేజిమెంటు వారిదే తుది నిర్ణయము లావాదేవీలు తణుకు కోర్టులో పరిష్కరించుకోవాలి. 6| ఆక్షేపణలున్నచో ఫలితములు ప్రకటింపబడిన 10 రో||లో రు. 10 M.O. చేస్తూ మాకు తెలియ పర్చాలి ఆక్షేపణలు నిజముకానిచో రు. 10లు కోల్పోవుదురు. 7 ముగింపుతేదీని కూడ పంప వచ్చును. 8| విజేతల లిస్టు, తరువాత పదావళి ఎంట్రీల కొరకు 25 పై. స్టాంపు జతపర్చాలి. మా సెంట్రేబు, మనియార్డర్లు "శ్రీనివాస ట్రేడింగ్ కార్పొరేషన్" (రిజిష్టర్డు) తణుకు (ప.గో.జిల్లా).

